ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీనకు నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

- మెహిదీపట్నం

అసదుద్దీన్ ఒవైసీనకు కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్, నానల్ నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, నాయకులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

- మెహిదీపట్నం

సన్మానం

కాంగ్రెస్ పార్టీ డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ ఆర్. రోహిన్‌రెడ్డిని సన్మానించారు. టీపీసీసీ మీడియా ఇన్‌చార్జి శ్రీకాంత్‌యాదవ్, సుదర్శన్, శంకర్‌సింగ్, శశిరాజ్, నరేశ్‌సింగ్, శ్రీను, సత్యనారాయణ సింగ్, రాబర్ట్, అనిల్‌కుమార్, శోభాబాయి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

- అబిడ్స్

హక్కుల సాధనకు ఆమరణ నిరాహార దీక్ష

మద్దతు తెలిపిన బీసీ సంఘాల నాయకులు

కవాడిగూడ, జూన్ 18: తెలంగాణ వ్యాప్తంగా స్వర్ణకార వృత్తిదారులకు అక్రమ దొంగ బంగారం కేసుల పేరుతో కాలం చెల్లిన బ్రిటిష్ నాటి చట్టాలను ఆసరగా చేసుకొన్న పోలీసులు విశ్వకర్మలపై వేధింపులు ఆపాలని పలువురు బీసీ నాయకులు డిమాండ్ చేశారు. కార్పెంటర్ వృత్తిదారులను ఫారెస్ట్ అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో విశ్వకర్మ సంఘం నాయకులు కొండోజు నర్సింహాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సామిల్స్ (కట్టెకోత మిషన్)పై ఫారెస్ట్ అధికారుల వేధింపులు నిలిపివేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందాపు గణేషాచారి, కౌలె జగన్నాథం, గీతా పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు బాలగోని బాలరాజు హాజరై దీక్షకు మద్దతు తెలిపారు.

ధర్నాచౌక్‌లో దీక్ష చేస్తున్న విశ్వకర్మ సంఘం నాయకుడు కొండోజు నర్సింహాచారి

గచ్చిబౌలి స్టేడియం వేదికగా ఐటీఎఫ్ జాతీయ పారా టోర్నీ మంగళవారం ఘనంగా ముగిసింది. బాలికల సబ్‌జూనియర్ అక్వాథ్లాన్ విభాగంలో తెలంగాణకు చెందిన జొహాన్న షిజు రజత పతకంతో మెరిసింది. మిగతా విభాగాల్లో దుర్విశ పవార్, సోరమ్, నెల్సి, తౌకోచామ్ గౌతమ్, అథర్వ్ షాజి పాటిల్, స్నేహల్ జోషి, రోషన్ గోండ్ పసిడి పతకాలు కైవసం చేసుకున్నారు. విజేతలకు ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రయథ్లాన్ అధ్యక్షుడు మదన్‌మోహన్, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

- హైదరాబాద్, ఆట ప్రతినిధి

‘తొలకరి చినుకులు’ పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, జూన్18 : కర్ణాటక తెలుగు రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో కవి, రచయిత డా. సింగూరు నరేంద్రబాబు రచించిన కవితా సంపుటి ‘తొలకరి చినుకులు’ పుస్తకావిష్కరణ సభ మంగళవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నాటక రచయిత, నంది వార్డు గ్రహీత శ్రీ ఆకెళ్ల శివప్రసాద్, వైఎస్. ఆర్. శర్మ విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి పొత్తూరి సీతారామరాజు సభాధ్యక్షుడిగా వ్యవహరించారు.

సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం

మల్లెపల్లి ఐటీఐ ప్రాంగణంలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మహ్మద్ ఫెరోజ్ ఖాన్, ఫిషరీస్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్‌లు

సీఎం రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికారు.

- అబిడ్స్

గోషామహల్ డివిజన్‌లో బడిబాటలో భాగంగా జుమ్మెరాత్‌బజార్‌లోని షాహినాయత్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ లాల్‌సింగ్ పాఠ్య పుస్తకాలు, డ్రెస్‌లు, బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీతారామశాస్త్రి, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- అబిడ్స్

పిరమిడ్ సొసైటీ మూవ్‌మెంట్, భాగ్యనగర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పత్రీజీ ధ్యాన జ్ఞాన మహాయజ్ఞం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో 4వ రోజు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ధ్యానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా డే సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని, అందరూ పాల్గొనాలని కోరారు.

- అబిడ్స్

సమస్యలను పరిష్కరించాలి

తాగునీరు, సీవరేజీ సమస్యలను పరిష్కరించాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ నాయకులు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ అధికారులను కోరారు. జలమండలి 4 డివిజన్ జనరల్ మేనేజర్ జాన్‌షరీఫ్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గౌలిగూడలో పవర్ బోర్ వద్ద సింటెక్స్ ట్యాంక్ పగిలి పోయిందని, కొత్త ట్యాంకు, మ్యాన్‌హోల్ కవర్లు పగిలి పోయాయని వాటికి మరమ్మతులు చేయాలని కోరారు. అన్ని సమస్యలను పరిష్కరిస్తానని జీఎం హామీనిచ్చారని తెలిపారు.

- అబిడ్స్

ఆషాఢ బోనాలను ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కార్వాన్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఉస్మాన్‌బిన్ మహ్మద్ హల్ హజారి అన్నారు. గోల్కొండ జగదాంబికా అమ్మవారి బోనాలను పురస్కరించుకుని దేవాదాయ శాఖ హైదరాబాద్ డివిజన్-2 ఇన్‌స్పెక్టర్ బొల్లిపాక సురేఖతో సమీక్ష జరిపారు. కాంగ్రెస్ నాయకులు తూముకుంట అరుణ్ కుమార్, శోభాపాండే, శ్రీనివాస్, శంకర్, వినోద్ చోగ్లే, దుర్గాప్రసాద్, జగన్‌గౌడ్, అడ్వకేట్ కమలాకర్, ఆదర్శ్, దర్శన్, సంతోష్ గౌడ్, నర్మద, లక్ష్మి పాల్గొన్నారు.

- అబిడ్స్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని టీవైజేఎఫ్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి.ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం చిక్కడపల్లిలో టీవైజేఎఫ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ..ఇండ్ల స్థలాలు, అవకాశం ఉన్న దగ్గర డబుల్ బెడ్‌రూం ఇండ్ల సాధనకు కృషి చేస్తానని చెప్పారు. టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తనుగుల జితేందర్ రావును ఆయన అభినందిచారు. యూనియన్‌లో చేరిన జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు అందజేశారు.

- చిక్కడపల్లి

నా తెలంగాణ కోటి రతనాల వీణ

నటరాజ్ అకాడమీ – మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదేండ్ల ప్రజా పండుగ ‘నా తెలంగాణ కోటి రతనాల వీణ’ సాంస్కృతిక సంబురం మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నేషనల్ యూత్ ప్రెసిడెంట్ గవ్వల భరత్‌కుమార్, దైవజ్ఞశర్మ విచ్చేశారు. ఆమని ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎం. ఆమనికి స్వర్ణ కంకణం, మెమెంటోను బహూకరించారు. నటరాజ్ అకాడమీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లా గిరి పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

పబ్లిక్ గార్డెన్స్‌లో వైద్య పరీక్షలు

నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో వాకర్స్ కోసం రెనోవా సెంచరీ హాస్పిటల్ వైద్య సిబ్బంది ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి మణిలాల్ షా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వైద్య పరీక్షలలో డాక్టర్లు రవి వర్మ, విరాణి, కైలాష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

-అబిడ్స్

టీఎన్జీవో కేంద్ర సంఘానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలను స్వీకరించిన మారం జగదీశ్వర్, సేవారత్న ముజీబ్‌హుస్సేనీ మంగళవారం తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకొని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ 4వ తరగతి కేంద్ర సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు చంద్రశేఖర్ గంగపుత్ర, హైదరాబాద్ జిల్లా శాఖ సభ్యులు బి. శంకర్, ఆర్గీపీ అధ్యక్షుడు అరుణ్ పాల్గొన్నారు.

-సుల్తాన్‌బజార్

ప్రతిఒక్కరూ సేవాగుణం కలిగిఉండాలి

ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవరచుకొని సహాయాన్ని అందించి పేదలకు అండగా నిలవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. నాంపల్లి రెడ్‌హిల్స్ నఫీజ్‌రెసిడెన్సీలోని రమణాచారి కార్యాలయంలో ఎల్‌పీడీఓ అధ్యక్షుడు భరత్ సంగం జన్మదినం సందర్భంగా అఖిల భారత ది వ్యాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం దివ్యాంగులకు నిత్యావసర సరుకులతో కూడిన కేవీఆర్ కిట్లను రమణాచారి దంపతులు పంపిణీ చేశారు. రమణాచారి మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు, సెట్విన్ మాజీ ఎండీ వైద్యనాథ్, కన్నారావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

– తెలుగు యూనివర్సిటీ

తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పుగూడ వేదికగా జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నీలో భారత క్రీడా ప్రాధికార సంస్థ జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జరిగిన టోర్నీ ఫైనల్లో సాయ్ టీమ్ 41-35 తేడాతో నవశక్తి క్రీడామండలిపై విజయం సాధించింది. విజేత, రన్నరప్ జట్లకు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ ట్రోఫీలు ప్రదానం చేశారు. సతీశ్‌కుమార్, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

– హైదరాబాద్, ఆట ప్రతినిధి

కళాకారులను ఆదుకోవాలి

నాటక కళారంగానికి విశేషంగా సేవలందించిన కళాకారులను ఆదుకోవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. సర్వకళాకారుల సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం నాటక కళారంగానికి విశేషంగా కృషి చేసిన పలువురు నిపుణులకు ఆర్థిక సాయం పంపిణీ జరిగింది. రమణాచారి, సంఘసేవకుడు సారిపల్లి కొండలరావు, లంక లక్ష్మీనారాయణ, నృత్య గురువు భారతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సంక్షేమ వేదిక అధ్యక్షుడు అశోక్ పవార్, కార్యదర్శి జి.కె. రవిచంద్ర పాల్గొని ఆర్థిక సహకారాన్ని అందించారు. అనంతరం నిర్వహించిన సంగీత విభావరి అలరించింది.

- తెలుగు యూనివర్సిటీ

సేవా కార్యక్రమాల్లో.. భాగస్వాములు కావాలి

చిక్కడపల్లి, జూన్18 : కందూరి కృష్ణ ఫౌండేషన్, సేట్ మాణిక్‌లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం చిక్కడపల్లిలో అల్పాహారం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సంఘ సేవకుడు ప్రమోద్ అగర్వాల్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కౌశిక్, గోవింద్ రావు, సంగీత, రిటైర్డ్ ఏసీపీ నారాయణ గౌడ్, దివేశ్, అరుణ పాల్గొన్నారు.

సీతారాంబాగ్ జగన్నాథ మఠాధిపతి హఠాన్మరణం

మెహిదీపట్నం, జూన్ 18: నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లో సీతారాంబాగ్‌లో జగన్నాథ స్వామి మఠాధిపతి త్రిదండి శ్రీశ్రీశ్రీనివాస వ్రత ధర నారాయణ రామానుజ జీయర్ స్వామిజీ(82)మంగళవారం తెల్లవారుజామున హఠాన్మరణం చెందారు. సీతారాంబాగ్‌లో జగన్నాథ స్వామి మఠాన్ని నెలకొల్పిన స్వామిజీ అప్పటి నుంచి హిందూ ధర్మ పరిరక్షణకు అనేక కార్యక్రమాలను చేపట్టారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మఠంలోనే(సమాధి చేసి) పూర్తి చేశారు. స్థానిక భక్తులు, మఠం ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామికి కన్నీటి వీడ్కోలు పలికారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాచిగూడ,జూన్ 18: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా, ఘన్‌పూర్ మండలం, సోలిపూర్ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి కుమారుడు కె.రాజవర్ధన్‌రెడ్డి(47)ఈ నెల 14వ తేదీన పురుగుల మందు తాగి మలక్‌పేట రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫాం దిమ్మెపై తీవ్రంగా గాయపడి ఉన్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రాజవర్ధన్‌రెడ్డిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

సహారా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

గోల్నాక, జూన్ 18 : స్వచ్ఛంద సేవా సంస్థ సహారా ఆధ్వర్యంలో పలు రంగాల్లో ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సేవా సంస్థ డైరెక్టర్ రాధిక తెలిపారు. టైలరింగ్, కంప్యూటర్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లిష్, బ్యూటీషియన్ కోర్సుల్లో 22వ తేదీ నుంచి రెండో బ్యాచ్ ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేయడంతో పాటు ఆయా రంగాల్లో ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు. వివరాలకు అంబర్ పేట తిరుమల నగర్‌లోని ప్రధాన కార్యాలయంలో గానీ 94404 83089 నంబర్లో సంప్రదించాలని ఆమె కోరారు.

ఆలయం షట్టర్ అద్దెకివ్వొద్దు

కవాడిగూడ, జూన్ 18: దోమలగూడ హనుమాన్ ఆలయంలో ఉన్న ఖాళీ షట్టర్(మడిగె) ను వేలంపాట ద్వారా అద్దెకు ఇవ్వవద్దని డిమాండ్ చేస్తూ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆలయం ఎదుట భక్తులు ఆందోళన చేశారు. కమిటీ సభ్యులు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఈఓ దేవనాథానికి వినతి పత్రం అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కేఆర్‌కే ప్రసాద్, సలంద్రి శ్రీనివాస్

ఈఓకు వినతిపత్రం ఇస్తున్న భక్తులు

యాదవ్, కే లక్ష్మీనారాయణ, వీడీ కృష్ణ, బి. శ్యామ్‌లాల్, జె. పరమేశ్వర్, గొల్లగడ్డ రాజశేఖర్‌గౌడ్, ఎన్‌డీ సాయికృష్ణ మాట్లాడుతూ.. ఆలయంలో ఉన్న మడిగెను పూర్తిగా తొలగించి భక్తుల సౌకర్యార్థం గుడిని విశాలంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24 న ఖాళీగా ఉన్న మడిగెను అద్దెకు ఇస్తామని ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విషయమై దేవాదాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూస్తానని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఈటీ సురేశ్ కుమార్, జి. వెంకటేశ్, సలంద్రి దిలీప్ యాదవ్, జంగా శ్రీనివాస్, కుమార్‌గౌడ్, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

వైద్యుల సాధారణ బదిలీలు 20 % మించకుండా చేపట్టాలి

సుల్తాన్‌బజార్, జూన్ 18. వైద్య ఆరోగ్య శాఖలో వైద్యుల సాధారణ బదిలీల ప్రక్రియలో ప్రభుత్వం 20 శాతం మించకుండా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ బి. రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోఠి డీఎంఈ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సాధారణ బదిలీలకు టీజీజీడీఏ ఎన్నడూ వ్యతిరేకం కాదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన సాధారణ బదిలీలలో సీనియారిటీ ప్రకారమే 20 శాతం మించకుండా బదిలీలు చేపట్టారని అన్నారు.

మాట్లాడుతున్న తెలంగాణ ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు డాక్టర్ బి. రమేశ్, డాక్టర్ పల్లం ప్రవీణ్

నాటి జీవో ప్రకారమే సాధారణ బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఐదేళ్లపై బడిన వైద్యులందరినీ వంద శాతం క్యాపింగ్‌తో సాధారణ బదిలీలను చేపట్టాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని టీజీడీఏ పూర్తిగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఉస్మానియా దవాఖానకు నూతన భవనం నిర్మాణం చేపట్టక పోతే 50 ఎకరాలు కలిగిన చంచల్‌గూడ జైలు లేదా ప్రింటింగ్ ప్రెస్ భవనాలని కేటాయించి ఉస్మానియాను అక్కడికి మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనిట్-1 అధ్యక్షుడు డాక్టర్ ఏ క్రిష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఏ రంగా అజ్మీరా, కోశాధికారి టి. శంకర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ల దొంగలు దొరికారు..

సుల్తాన్‌బజార్, జూన్ 18 : ఫోన్ల దొంగలు పోలీసులకు దొరికారు. మంగళవారం సుల్తాన్‌బజార్ పీఎస్‌లో ఏసీపీ శంకర్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసాచారి, డీఎస్‌ఐ నరేశ్‌తో కలిసి వివరాలను వెల్లడించారు. ఇమ్లిబన్‌కు చెందిన ఇబ్రహీంషేక్ రసూల్ ఖాన్ ఓలా క్యాబ్ డ్రైవర్. అదే ప్రాంతం మలాకాచిల్లా కు చెందిన అబ్దుల్ అర్బాజ్ వాటర్ ప్లాంట్‌లో లేబర్. కాగా వీరిద్దరు ఈ నెల 15వ తేదిన కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లోని లక్ష్మీవిలాస్ బ్యాంక్ ఏటీఎం ఫుట్‌పాత్ వద్ద క్యాబ్ డ్రైవర్ ఫోన్‌లో మాట్లాడుతుండగా ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. దీంతో బాధితుడు మీర్జాపురి సనత్ సైమన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న సుల్తాన్‌బజార్ డీఎస్‌ఐ నరేశ్ సీసీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. మంగళవారం ఉదయం నిందితులిద్దరూ చోరీ చేసిన ఫోన్లను కోఠి గుజరాతీ గల్లీలో విక్రయించేందుకు యత్నిస్తున్నారని అందిన సమాచారం మేరకు పోలీసులు రంగప్రవేశం చేసి నిందితులిద్దరినీ అరెస్టు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించగా కోఠిలో చోరీ చేసే ముందు ఛాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలోని రోజ్ బేకరీ వద్ద ఓ క్యాబ్ డ్రైవర్ వద్ద ఓ ఫోన్‌ను, వ్యాలెట్‌ను స్నాచింగ్ చేశారని వివరించారు. ఇబ్రహీం షేక్ రసూల్‌ఖాన్, అబ్దుల్ అర్బాజ్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రెండు ఫోన్లను, ఒక వ్యాలెట్‌ను,స్నాచింగ్ చేసేందుకు ఉప యోగించిన ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. వీరీపై పలు పోలీస్టేషన్లలో కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

మెహిదీపట్నం, జూన్ 18: ప్రజలకు వర్షం వల్ల సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. మంగళవారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్ ప్రాంతంలో నానల్‌నగర్ కార్పొరేటర్ ఎండీ నసీరుద్దీన్, జీహెచ్‌ఎంసీ ఎస్‌ఈ సహదేవ్ రత్నాకర్, ఈఈ వెంకటశేషయ్య, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌తో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. సోమవారం కురిసిన వర్షం నీరు కారణంగా హకీంపేట్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలో ప్రజలకు కలిగిన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వర్షం నీరు సక్రమంగా పోయేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి ..

మెహిదీపట్నం, గుడిమల్కాపూర్ డివిజన్లలో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా నిలిచి పోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురయ్యారు. స్థానికుల ఫిర్యాదుతో స్పందించిన నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ విద్యుత్ శాఖ, జీహెచ్‌ఎంసీ డీఆర్‌ఎఫ్ బృందాలను అప్రమత్తం చేయడంతో వారు వెంటనే రంగంలోకి దిగారు. విద్యుత్ సరఫరాను క్రమబద్ధీకరించి ప్రజలకు ఇబ్బందులను దూరం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఎంఐఎం నాయకులు ఇబ్రహీం పనులు పరిశీలించారు.

అధికారులతో కలిసి పర్యటిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

గృహిణి అదృశ్యం..

కాచిగూడ, జూన్ 18: గృహిణి అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్. నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. చెప్పల్‌బజార్‌కు చెందిన శ్యామ్‌సింగ్ భార్య నిఖితా సింగ్ ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాలేదు. దాంతో భర్త శ్యామ్‌సింగ్ కాచిగూడ పీఎస్‌లో సోమవారం రాత్రి ఫిర్యాదు చేశాడు. వెళ్లే సమయంలో ఆమె ఆకుపచ్చ పైజమా, నీలి రంగు చున్నీ ధరించి, ఎత్తు 6 అడుగులు ఉన్నట్లు తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేగంగా స్కూల్ వ్యాన్.. రెండు షాపులు ధ్వంసం

కాచిగూడ, జూన్ 18 : వేగంగా వచ్చిన స్కూల్ వ్యాన్ షాపుల్లోకి చొచ్చుకు వెళ్లడంతో రెండు షాపులు ధ్వంసమైన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పి.లక్ష్మీకాంత్‌రెడ్డి, అడ్మిన్ ఎస్సై డి. సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన జానయ్య మంగళవారం ఉదయం 8:30 గంటలకు వివిధ స్కూళ్ల విద్యార్థులను చేరవేయడానికి తిలక్‌నగర్ నుంచి కోరంటి వైపు వస్తున్నాడు. వ్యాన్ తిలక్‌నగర్ మహేశ్ పాన్‌షాప్ పక్కన ఉన్న వెల్డింగ్, టీ షాపులోకి దూసుకెళ్లింది. దీంతో రెండు షాపులు ధ్వంసమైనట్లు పోలీసులు తెలిపారు. వ్యాన్‌తోపాటు, షాపులలో ఎవరూ లేక పోవడంతో ప్రాణనష్టం తప్పింది. బాధితుల ఫిర్యాదు మేరకు జానయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై తెలిపారు.

గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీకి కాంగ్రెస్ నాయకుల ముమ్మర యత్నం

మెహిదీపట్నం, జూన్ 18 : గోల్కొండ కోట జగదాంబిక ఎల్లమ్మ ఆలయ బోనాల ఉత్సవ కమిటీలో సభ్యులుగా ఎంపిక కావడానికి కాంగ్రెస్ నాయకులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. జూలై 7న తెలంగాణ ఆషాఢ బోనాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవ కమిటీ చైర్మన్ పదవి కోసం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.చంటి బాబు, శోభాపాండే, రఘుపాల్‌రెడ్డి ప్రయత్నం చేస్తుండగా, మరో సీనియర్ నాయకుడు కాంత నర్సింగ్ రావు అలియాస్ చెన్నారెడ్డి కుమారుడు అరవింద్ మహేశ్‌కుమార్ పేరును ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఖరారు చేసినట్లు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో అరవింద్ మహేశ్ పేరును అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిసింది.